క్లుప్తంగా

ఎమ్మెల్యే కైలే అనిల్ నేడు పెనమకూరు రాక

తోట్లవల్లూరు: పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ బుధవారం మండలంలోని పెనమకూరు, కనకవల్లి గ్రామాలకు రానున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి తెలియజేశారు. పెనమకూరులో రూ.87 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.15 లక్షలతో నిర్మించిన ఐదు సిమెంటు రహదారులు, కనకవల్లిలో రూ.9 లక్షలతో నిర్మించిన కర్మల భవనం, శ్మశానవాటిక ప్రహరీని ఎమ్మెల్యే అనిల్ కుమార్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని వెంకటేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు.

రేపు మంటాడలో ఆలయ హుండీ కానుకల లెక్కింపు

పమిడిముక్కల: మంటాడ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం ఉదయం 10 గంటలకు హుండీలను తెరిచి కానుకలు లెక్కిస్తారని ఆలయ ఈవో మాధవీలత తెలిపారు. దేవదాయశాఖ అధికారుల సమక్షంలో లెక్కింపు జరుగుతుందని, ఆసక్తి గలవారు లెక్కింపులో పాల్గొనవచ్చునని తెలియజేశారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

పమిడిముక్కల: మండలంలోని హనుమంతపురం గ్రామానికి గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో బీసీ, ఎస్సీ కాలనీల్లో నాలుగు సీసీ రోడ్లు నిర్మించనున్నారు. దీనిలో భాగంగా ఎస్సీ కాలనీలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు మంగళవారం సర్పంచ్ కలపాల రాంబాబు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు మోరంపూడి గంగరాజు, ఏఈ శరాబందిరాజు, కాంట్రాక్టర్లు పోలిమెట్ల వంశీకృష్ణ, బొల్లా సాంబశివరావు పాల్గొన్నారు.

రేపు మండల స్థాయిలో వైఎస్సార్ పింఛను కానుక పంపిణీ


పమిడిముక్కల: మండల స్థాయిలో గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక హైస్కూల్ ఆవరణలో వైఎస్సార్ పింఛను కానుక పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ విఠల్‌పాల్ తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైఎస్సార్ బీమా రూ.90వేలు అందజేత



పామర్రు: గ్రామంలోని 20వ వార్డు బాపూజీపేటలో కొన్ని నెలల క్రితం పామర్తి పెద రంగయ్య కుమార్తె కళ్యాణి అనారోగ్యంతో మరణించింది. ఆమెకు ప్రభుత్వం వైఎస్సార్ బీమాగా రూ.లక్ష ప్రభుత్వం మంజూరుచేసింది. చనిపోయిన రోజు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలను కుటుంబీలకు ఇవ్వగా, మిగిలిన బీమా నగదు రూ.90 వేలను మంగళవారం మృతుని కుటుంబసభ్యులకు వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, 20వ వార్డు మెంబరు కూతాడి లక్ష్మీశిరేఖ అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సృజన్, గ్రామ వలంటీర్లు పడమట హేమ, వీరంకి ఉషారాణి పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం



ముదినేపల్లిరూరల్: అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితురాలికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఆర్థిక సాయం, నిత్యావసర వస్తువులు అందజేశారు. మండలంలోని పెయ్యేరు శివారు అప్పారావుపేటకు చెందిన పరసా స్వరాజ్యలక్ష్మి ఇల్లు ఆదివారం రాత్రి అగ్నికి ఆహుతి కాగా సర్వస్వం కోల్పోయింది. సమాచారం తెలుసుకున్న ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు బాధితురాలిని పరామర్శించి రూ.25 వేలు నగదు, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లు సుశీల, ఏఎంసీ వైస్ చైర్మన్ బత్తిన కిషోర్, పార్టీ నేతలు కోమటి విష్ణువర్ధన్, అల్లాభక్షు, జాస్తి చంటి, సాక్షి సాయిబాబు, దివి సతీష్, గ్రంధి రామారావు, దేసిన అమలేశ్వరరావు, ముక్కు వెంకటేశ్వరరావు, రామ్మోహనరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇంటి వద్దే వైద్య సేవలు

వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు, కలెక్టర్, డీఎంహెచ్ఓ



పల్లెవాడలో జగనన్న సురక్ష వైద్య శిబిరం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

పెదమద్దాలి(పామర్రు): దేశంలోనే తొలి సారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై శ్రద్ధతీసుకుని ప్రజల ఇంటి వద్దనే వైద్య సేవలు అందిస్తూ మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. ఆరోగ్య శ్రీ యాప్‌ను ఎలా ఉపయోగించాలో లబ్ధిదారులకు వివరించిన తరువాతే ఆ కార్డులను పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని పెదమద్దాలి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమం మంగళవారం జరిగింది. కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజబాబు, డీఎంహెచ్ఓ డాక్టర్ జి.గీతాబాయి, డాక్టర్ చిత్ర గురుస్వామి, జేడీ ఎంహెచ్ఎస్‌లతో కలిసి కృష్ణబాబు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటినీ సందర్శించి లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ యాప్‌ను వినియోగించే విధానంపై అవగాహన కల్పించిన తరువాతే ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీచేయాలని సూచించారు. మధుమేహం, గుండె జబ్బులు, బీపీ, క్యాన్సర్ బాధితుల ఇళ్లకు వెళ్లి, వారికి మందుల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన కేసుల సంబంధించి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నెల నుంచి మూడు నెలలకు సరిపడా మందులను అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు కాకొళ్ల రాజ్యలక్ష్మి, సర్పంచ్ బందెల జెర్సీశాంతకుమారి, తహసీల్దార్ వి.వి.భరత్‌రెడ్డి, ఎంపీడీఓ వై.రామకృష్ణ, కనుమూరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మేలు

తోట్లవల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలతో ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని తోట్లవల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి తెలియజేశారు. మండలంలోని దేవరపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం(ఫేజ్ 2) జరిగింది. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయిప్రసన్న ఆధ్వర్యంలో వైద్యబృందం 407 మందికి ఆరోగ్య పరీక్షలు జరిపి మందులను ఉచితంగా అందజేశారు. శిబిరాన్ని జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ స్వర్ణలత, తహసీల్దార్ కుసుమకుమారి సందర్శించి పరిశీలించారు. ఎంపీటీసీ సభ్యురాలు భీమవరపు లక్ష్మి, ఎంపీహెచ్ఈఓ మాణిక్యం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కుదరవల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

గుడివాడటౌన్(నందివాడ): నందివాడ మండలం కుదరవల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం మంగళవారం జరిగింది. ఎంపీపీ పెయ్యల ఆదాం, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెయ్యల ఆదాం మాట్లాడుతూ ఆర్థిక పరిపుష్టితో పాటు రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం అన్నారు. అందుకే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి వైద్యులనే ప్రజల వద్దకు పంపించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ వైద్య శిబిరంలో 373 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యబృందం తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు కె.స్ఫూర్తి సింధుశ్రీ, ఎస్.హిమశ్రీ, జివేష్, గంగ, గ్రామ సర్పంచ్ వసంతుల సత్యవతి, ఎంపీటీసీ సభ్యురాలు గుజ్జుల చైతన్యజ్యోతి, వైఎస్సార్‌సీపీ నాయకులు కందుల నాగరాజు, వసంతుల కృష్ణ, గుజ్జుల లాజరు తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల మండలంలో 5 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

పమిడిముక్కల: మండలంలో ఈ నెల 5వ తేదీ నుంచి రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విఠల్‌పాల్ తెలిపారు. శుక్రవారం కపిలేశ్వరపురం హైస్కూల్‌లో, 9న ఐనపూరు ఎంపీపీ పాఠశాలలో, 19న తాడంకి హైస్కూల్‌లో, 23న పమిడిముక్కల హైస్కూల్‌లో, ఫిబ్రవరి 2న హనుమంతపురం హైస్కూల్‌లో, 9న వీరంకి ప్రాథమిక పాఠశాలలో, 20న మంటాడ ప్రాథమిక పాఠశాలలో, 27న చోరగుడి హైస్కూల్‌లో, మార్చి 5న కపిలేశ్వరపురం హైస్కూల్‌లో, 15న గురజాడ పాఠశాలలో, 22న కృష్ణాపురం పాఠశాలలో, 30న మేడూరు హైస్కూల్‌లో, ఏప్రిల్ 2న మర్రివాడ పాఠశాలలో, 19న ఐనంపూడి సచివాలయంలో, 23న అలీనఖీపాలెం పాఠశాలలో, 30న లంకపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి :ఎంపీపీ గద్దే

గుడివాడరూరల్: పేదల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గద్దే పుష్పవాణి అన్నారు. మండల పరిధిలోని బొమ్ములూరు సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాన్ని మంగళవారం ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి ఎంపీపీ పుష్పవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట ఉచితంగా అన్ని రకాల వైద్య సేవలను అందజేసి మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. రెండో విడత వైద్య శిబిరాలను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. పీహెచ్‌సీ వైద్యాధికారి సతీష్ కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు సంబంధించి 450 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, ఎంపీడీవో అనగాని వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గుత్తా నాని, గద్దే వెంకట రామాంజనేయులు(రాము), బాబూరావు, జువ్వాల కోటయ్య, ప్రభుత్వ వైద్యులు, ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

పామర్రు: ప్రజలందరికీ ఆరోగ్య సంరక్షణ కల్పించాలనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని, ప్రజలు దీనిని సద్వినియోగపర్చుకోవాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి అన్నారు.
మండలంలోని పెదమద్దాలి గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పాలడుగు రాంప్రసాద్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎ.రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు టి.శ్రీనివాసరావు, కాకొళ్ల రాజ్యలక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, గ్రామ సర్పంచ్ బందెల జెర్సీ శాంతకుమారి, తహసీల్దార్ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, గ్రామకార్యదర్శి కృష్ణ, కనుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



దేవరపల్లిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న తోట్లవల్లూరు జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి



కుదరవల్లిలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



బొమ్ములూరులో వైద్యశిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



పెదమద్దాలిలో లబ్ధిదారులకు ఆరోగ్యకిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ దాసరి, జెడ్పీటీసీ స్వరూపరాణి

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సీఎం జగన్ లక్ష్యం

ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. రెండో విడత జగనన్న సురక్ష కార్యక్రమం పల్లెవాడ సచివాలయం వద్ద మంగళవారం జరిగింది. వైద్యులు శంకర్, సుస్మిత, నవ్యతేజ 527 మందికి 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, వైఎస్సార్ సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి మహమ్మద్ జహీర్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, సర్పంచ్ దుట్టా మణి, ఎంపీటీసీ బంటుమిల్లి సాదు కొండయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు గంగుల అశోక్, ఉపసర్పంచ్ తోట మోహనరావు, కైకలూరు, గోపవరం, వరహాపట్నం సర్పంచులు మేరీ నవరత్నకుమారి, ఉలిసి వసంత కుమారి, ఉప్పలపాటి నాగమణి, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

ప్రిన్స్‌పాల్‌పై చర్యలు తీసుకోవాలంటూ సిబ్బంది నిరసన



డిగ్రీ కళాశాల ఎదురుగా నిరసన తెలుపుతున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది

మొవ్వ: ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్న వేమూరి సుందర రామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్స్‌పాల్‌పై చర్యలు తీసుకోవాలంటూ కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ మేరకు మొవ్వ కళాశాల వద్ద మంగళవారం సాయంత్రం సిబ్బంది నిరసన తెలిపారు. సీపీఎస్ ప్రపోజల్ గత మూడు నెలలుగా ఆర్‌జేడీకి పంపకుండా ఇబ్బంది పెట్టటమే కాకుండా సంవత్సరం నుంచి హెల్త్ కార్డులు ఇవ్వటం లేదని, ఉద్యోగులను హీనంగా మాట్లాడటమే కాకుండా వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదనపు టైమ్ వర్క్ చేయించటమే కాకుండా, తనమాట వినాల్సిందే అంటూ బెదిరిస్తున్నారని, ప్రిన్స్‌పాల్‌పై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. ప్రిన్స్‌పాల్‌పై తగిన చర్యలు చేసుకోవాలని నినాదాలు చేశారు. ఈ నిరసనలో అధ్యాపకులు సునీత, రఫీ, జగదాంబిక, కరుణశ్రీ, డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కేఆర్ మంజుల, ఎన్.కృష్ణమోహన్, పీడీ వి.మణి ప్రసాద్, లైబ్రేరియన్ శ్రీకాంత్, ఎస్‌ఏ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్‌కు పతకాల పంట



సాధించిన అవార్డులతో వాకర్స్ క్లబ్ సభ్యులు

గుడివాడటౌన్: ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్‌కు 13 అవార్డులు వచ్చినట్లు క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాద్ తెలిపారు. 2023 సంవత్సరానికి గాను 333 సేవా కార్యక్రమాలు పూర్తిచేసిన సందర్భంగా బెస్ట్ సర్వీసెస్, బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ మెడికల్ క్యాంప్ లతో పాటు 13 అవార్డులు సాధించామన్నారు. విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో గవర్నర్ రామలింగరాజు చేతుల మీదుగా ఈ అవార్డులు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి చింతా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముని పాలన అందరికీ ఆదర్శం

పామర్రు: శ్రీరాముడు ఆదర్శప్రాయుడని, ఆయన పాలన నేటి తరానికి ఆదర్శమని విశ్వ హిందూ పరిషత్ పామర్రు మండల అధ్యక్షుడు అరిగెల బాలుడు అన్నారు. అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతలు, ఫొటోలు పామర్రు మండలం ఉండ్రపూడి–పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీవీరాంజనేయ స్వామి వారి ఆలయానికి మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర అక్షింతలను ప్రతి ఒక్కరూ తలపై ధరించాలన్నారు. అనంతరం ఆలయ ఈవో ఎల్.సత్యవతికి అక్షింతలు అందజేసి ఉండ్రపూడి, పోలవరం గ్రామాలలోని ఇంటింటికీ పంపిణీ చేయాలని కోరారు. మండలంలోని రాపర్ల, జమీదగ్గుమిల్లి, కుర్మాపురం, శ్యామలాపురం, కొమరవోలు, గాంధీ ఆశ్రమం, చెన్నువానిపురం గ్రామాల్లో కూడా స్వామి అక్షింతలను అందజేశామని చెప్పారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ ప్రతినిధులు నందిపు పాండు, పీఎంఎస్ ప్రసాద్, పామర్తి వెంకటనారాయణ, పానుగుమాటి లక్ష్మణరావు, సోమవరపు రామారావు, ఆర్ఎస్ఎస్ భాను రాజు పాల్గొన్నారు.

పెన్షనర్‌లు జీవన ధ్రువీకరణ పత్రాలను అందజేయాలి



జీవన ధ్రువీకరణ పత్రంతో పాటు వేలిముద్రలను డిజిటల్ పద్ధతిలో సేకరిస్తున్న సిబ్బంది

పామర్రు: పెన్షనర్‌లు తమ జీవన ధ్రువీకరణ పత్రాలను డిజిటల్ పద్ధతిలో ఎస్‌టీవో కార్యాలయంలో అందజేయాలని పామర్రు సబ్ ట్రెజరీ ఆఫీసర్ శోభన్‌బాబు తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం నుంచి పెన్షనర్‌ల ధ్రువీకరణ పత్రాలను, డిజిటల్ పద్ధతిలో సేకరించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రెజరీ పరిధిలో ఉన్న పెన్షనర్‌లు అందరూ తమ ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్‌ను ధ్రువీకరణ పత్రంతో పాటు కార్యాలయం వద్దకు తీసుకురావాలని చెప్పారు. ఫిబ్రవరి నెలాఖరులోగా పెన్షనర్‌లు తన ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని అన్నారు. పామర్రు సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని అంకమ్మతల్లి ఆలయం ఎదురు రోడ్డులోకి మార్చామని, ఎపెన్షనర్‌లు ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు. వివరాలకు 7396735276 నంబరును సంప్రదించాలని తెలిపారు.

భారత్ వికసిత్ యాత్ర

కైకలూరు: ఏలూరు జిల్లా బీజేపీ నాయకుడు కీర్తి వెంకట రామప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం గుమ్మళ్లపాడు, వదర్లపాడు గ్రామాల్లో భారత్ వికసిత్ యాత్ర జరిగింది. రాంప్రసాద్ మాట్లాడుతూ 18 రకాల చేతివృత్తుదారులు విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా శిక్షణ ఇచ్చి, కేవలం 45 పైసల వడ్డీతో రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇస్తుందన్నారు. ఈ నెల 25లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన

గుడివాడటౌన్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన చేస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. స్థానిక 26వ వార్డు సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ల పాలనలో 26వ వార్డు సచివాలయ పరిధిలోని 2,861 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.8 కోట్ల 90 లక్షల 59 వేల 89, 1,501 మంది లబ్ధిదారులకు పరోక్షంగా రూ.6 కోట్ల 72 లక్షల 92 వేల 209, మొత్తం రూ.14 కోట్ల 63 లక్షల 51 వేల 29 లబ్ధి చేకూర్చారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఐ.శ్రీనివాసులు, ఆర్వో విజయకుమార్, టీపీఓ పి.నాగేంద్రప్రసాద్, సచివాలయ ఇన్‌చార్జ్ వీరిశెట్టి నరసింహారావు, మెండా చంద్రపాల్, బాజీ, నీలాకాంత్, పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

పెదపారుపూడి: మండల కేంద్రమైన పెదపారుపూడిలోని ప్రధాన సెంటర్‌లో ఎస్ఐ పల్లా నాగకళ్యాణి మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. సుమారు 50 వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దాడి ఘటనలో ఇరువర్గాలపై కేసు నమోదు

తోట్లవల్లూరు: గరికపర్రులో జరిగిన దాడి ఘటనకు సంబంధించి ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు తోట్లవల్లూరు ఎస్ఐ పి.విశ్వనాథ్ తెలియజేశారు. ఈ నెల 1వ తేదీ తెల్లవారుజామున వీరంకి సాంబశివరావు వర్గం, బోలెం కిషోర్, బోలెం పృథ్వీ, బోలెం రాము వర్గం పరస్పరం కొట్లాడుకున్నారని ఆయన తెలిపారు. ఈ ఘర్షణలో సాంబశివరావు, కిషోర్ స్వల్పంగా గాయపడ్డారని చెప్పారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విశ్వనాథ్ తెలిపారు.

ఈవీఎంలపై అవగాహన

తోట్లవల్లూరు: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) వినియోగంపై ఓటర్లు అవగాహన కలిగి ఉండాలని డీటీ ధనలక్ష్మి సూచించారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈవీఎంలో ఓటు వేసే విధానంపై డీటీ ధనలక్ష్మి ఓటర్లకు అవగాహన కలిగించారు. సర్పంచ్ పెనుమత్స రాధిక, వీఆర్ఓ డి.నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ పీఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపాలి

కలిదిండి: ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో తేలికగా విజయం సాధించవచ్చని విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంఈవో పి.ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు.

వైఎస్ జగన్ పాలన చరిత్రాత్మకం

ఎమ్మెల్యే డీఎన్నార్



కొత్త పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కలిదిండి సచివాలయం పరిధిలో రెండో విడత ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డులు, కొత్త పింఛన్ పంపిణీ కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ ఒక్క పింఛన్ల రూపంలోనే కైకలూరు నియోజకవర్గంలో ఏడాదికి రూ.127 కోట్ల 98 లక్షలు ఇస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మండలంలో పింఛన్లు పొందుతున్న అవ్వా తాతలు 3827 మంది పెరిగారని అన్నారు. కలిదిండి మండలంలో 162 మందికి కొత్త పింఛన్లతో కలిపి 9950 మందికి రూ.2 కోట్ల 98 లక్షల 50 వేలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే చెందుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య పరిమితిని రూ.25 లక్షలకు పెంచి పేదలకు కొండంత అండగా జగనన్న నిలుస్తున్నాడని అన్నారు. బడుగు బలహీన ప్రజల్లో వెలుగులు నింపుతున్న జగనన్నను మరోసారి సీఎం చేసే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అనంతరం కొత్త పింఛన్, స్మార్ట్ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, సర్పంచ్ మసిముక్కు మారుతీ ప్రసన్న, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవికుమార్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

8874 మందికి వైఎస్సార్ పెన్షన్ కానుక

- ఎంపీడీవో సుధా ప్రవీణ్
- 115 మందికి నూతన పెన్షన్‌లు

మొవ్వ: ఈ నెల 4వ తేదీ నుంచి మొవ్వ మండలంలో ప్రారంభమయ్యే వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 8874 మందికి 2 కోట్ల 57 లక్షల 46 వేల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో జి.సుధాప్రవీణ్ తెలిపారు. వీటిలో 115 మంది నూతన పెన్షన్‌లు తొలిసారిగా అందుకున్నట్లు వెల్లడించారు. వీటిలో 45 వృద్ధాప్య పెన్షన్‌లు, 34 వికలాంగుల పెన్షన్‌లు, 36 వితంతు పెన్షన్‌లు ఉన్నాయని వివరించారు. మండలంలో 424 అభయ హస్తం పెన్షన్‌లు, 10 కిడ్నీ వ్యాధిగ్రస్తుల పెన్షన్‌లు, 66 డప్పు కళాకారుల పెన్షన్‌లు, 1374 వికలాంగుల పెన్షన్‌లు, 63 డీఎంహెచ్‌వో పెన్షన్‌లు, 20 ఫిషర్ మెన్ పెన్షన్‌లు, 4467 వృద్ధాప్య పెన్షన్‌లు, 9 సంప్రదాయ పెన్షన్‌లు, 307 ఒంటరి మహిళ పెన్షన్‌లు, 215 కల్లుగీత కార్మికుల పెన్షన్‌లు, 28 చర్మ వృత్తికారుల పెన్షన్‌లు, 88 చేనేత పెన్షన్‌లు, 1882 వితంతు పెన్షన్‌లు, ఒక జెండర్ పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పామర్రు: పాల ఉత్పత్తి దారుల సహాయక సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక పాల శీతల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విజయవాడ కృష్ణా మిల్క్ యూనియన్ ట్రస్టు బోర్డు జిల్లా సభ్యుడు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, పాల శీతల కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి దారులకు అవసరమైన సమాచారాన్ని ఈ క్యాలెండర్‌లో నిక్షిప్తం చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, పామర్రు పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మారెడ్డి నారాయణరెడ్డి, రైతులు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, బొమ్మారెడ్డి మాధవరెడ్డి, శేషురెడ్డి, దేవిరెడ్డి భాస్కరరెడ్డి, కందుల నరసింహారావు, సజ్జా సుబ్రమణ్యం, రూట్ సూపర్‌వైజర్ కైలా రమేష్‌బాబు పాల్గొన్నారు.

నూతన పెన్షన్‌లు పంపిణీ



పెన్షన్‌లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుడివాడటౌన్: ప్రజలకు ఇచ్చిన మాటను నిలుపుకొనే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పెంచిన రూ.3 వేలు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణంలో 11,429 మంది లబ్ధిదారులకు రూ 2,750 పింఛన్‌లు అందజేస్తున్నామని వీరికి ఈనెల నుంచి రూ.3 వేలు చొప్పున అందజేస్తున్నామన్నారు. వీరు కాకుండా అదనంగా ఈ నెల నుంచి నూతనంగా 233 మంది లబ్ధిదారులకు కొత్త పెన్షన్‌లు అందజేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, కార్యదర్శి చింతల భాస్కరరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు మాదాసు వెంకట లక్ష్మీ కుమారి, అల్లం సూర్యప్రభ, వీరిశెట్టి నరసింహారావు, నాయకులు పాలేటి చంటి, ఎంపీ నారాయణరెడ్డి, షేక్ సయ్యద్, రేమల్లి నీలాకాంత్, ఎన్.శేషుబాబు, చుండూరి శేఖర్, మెండా చంద్రపాల్, ఎ.కృష్ణమోహన్, మూడెడ్ల ఉమ, వెంపటి సైమన్, జోగా నాగేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.